# దేవుడిలాంటి మనిషి



సి.హెచ్.వి.యస్. బ్రహ్మానందరావు

"మళ్లీ ఎప్పుడు తింటానో ఇలా రుచికరమైన భోజనం! ఆ హోటల్ తిండి తిని నోరు చెడిపోయింది!" అన్నాడు ప్రకాష్ డైనింగ్ టేబుల్ దగ్గర.

నిట్టూర్చింది నీరజ. పైకిమాత్రం నవ్వేస్తూ, "దానిదేముంది, మీరు ఎప్పుడూ నా దగ్గర ఉండిపోండి, రోజు రెండు పూటలా నా చేత్తో రుచికరమైన భోజనం వడ్డిస్తాను!" అంది.

"అంటే, ఉద్యోగం మానేసి నీ దగ్గర ఉండిపొమ్మంటావా?" విసుగ్గా అన్నాడు.

"మరి ఉద్యోగం కావాలి, మంచి భోజనం కావాలి అంటే ఎలా కుదురుతుంది?"

"ఎందుకు కుదరదు? నువ్వే నా దగ్గరకి వచ్చేయొచ్చుగా?"

"మహాశయా! ఈ విషయం గురించి పాతికేళ్లుగా చర్చిస్తూనే ఉన్నాం!"

"అయినా నీ పట్టుదల వదలనంటావు!"

"నెలనెలా పదివేల రూపాయల జీతమిచ్చే ఉద్యోగం వదులుకుని మీ దగ్గరకు రమ్మంటారు ... అంతేగా! అదంత తేలికైన పనేనా?" "నువ్వు తలుచుకుంటే చాలా తేలిక! అయినా డబ్బే జీవితం కాదుగా?"

"కానీ జీవితంలో ప్రతి క్షణం డబ్బు అవసరం ఎంత ఉంది? చూస్తూ చూస్తూ పదివేల రూపాయల ఆదాయం వదులుకోవటం ఎలా సాధ్యం? అయినా నేను అక్కడికి వచ్చి ఏం చెయ్యాలి? ఇంట్లో కూర్చోవాలి. ఎంత బోర్‌గా ఉంటుందో ఆలోచించండి!"

"ఏం నన్ను చూసుకుంటూ గడపలేవా? నాకంటే, నా సంతోషంకంటే నీకు ఉద్యోగమే ముఖ్యమా? నీలో ఎన్నో టాలెంట్స్ ఉన్నాయి. అవి ఎందుకు నీలోనే సమాధి చేసుకుంటావు? వాటిని కార్యరూపంలో పెట్టావంటే నీకు అసలు టైమే చాలదు! ఇలాంటి చిన్న విషయం కూడా నీకు తలకెక్కదు!" అన్నాడు.

"అవును, మీకది చిన్న విషయమే? కానీ కొన్ని లక్షలమంది నిరుద్యోగ సమస్యతో ఎంత బాధపడుతున్నారో మీకు తెలియదు. అందుకే నేను ఈ ఉద్యోగం వదులుకోలేను!"

"అవును. నువ్వు వదులుకోలేవు. పెళ్లి చేసుకున్నాం అన్న మాటే కానీ నువ్వు ఇక్కడ, నేను అక్కడ! మనిద్దరి మధ్యా వంద మైళ్ల దూరం. ట్రాన్స్‌ఫర్ చేయించుకోవటానికి వీలుకాని ఉద్యోగాలు. పాతికేళ్లు నిస్సారంగా గడిచిపోయాయి. ఎప్పుడూ గిల్టీనెస్ ... ఏదో ఒకటి పోగొట్టుకున్న ఫీలింగ్ ... నువ్వొకచోట, నేనొకచోట, నీకొక ఇల్లు, నా కొక ఇల్లు ... రొటీన్ లైఫ్! ఈ ఒంటరితనం ఎంత నరకమో తెలుసా? అదీ ఈ వయసులో ... ఇంత డిప్రెషన్‌లు, టెన్షన్‌లు .... ఎలా జీవించటం?" తన కోపం, బాధ, విసుగు మాటల్లో వ్యక్తం చేస్తున్న ప్రకాష్.

భర్త మాటలకి ఒళ్లు మండింది నీరజకి.

## పాపం, ఐశ్వర్య!

ఐశ్వర్య, సల్మాన్‌ల పెళ్లి యిదుగో జరిగిపోతుంది అనుకునే లోగానే పాపం, సోమీ అలీ తిరిగొచ్చేస్తున్న వార్త తెలిసి, ఆ పెళ్లి దాదాపు ఆగిపోయిందనుకుంటున్నారు. కాని యిదెంత నిజమో ఐశ్వర్యే ప్రవర్తనే చెబుతూంది. ఇటీవల ఐశ్వర్య కుటుంబసభ్యులతో కలిసి వో హోటల్లో భోజనం చేస్తుంటే, హఠాత్తుగా "సల్మాన్ ఖాన్ వచ్చాడు! అదిగో సల్మాన్!" అని కేకలు వినిపించాయిట. అంతే! వెంటనే బిల్ చెల్లించేసి ఐశ్వర్యా, ఆమె కుటుంబసభ్యులూ త్వరత్వరగా అక్కణ్నించి బయటపడ్డారట! దీన్ని బట్టి వాళ్లిద్దరి మధ్యా ప్రేమా, దోమా లాంటివి యేవీ లేవని అర్థమవుతున్నట్లా లేక మొహం చాటెయ్యటమంటారా? అయినా కెరీర్, కుటుంబాలకు ప్రాముఖ్యాన్నిచ్చే ఐశ్వర్య, సల్మాన్‌ను అంగీకరిస్తుందంటే నమ్మలేం. పైగా సంగీతాబిజ్‌లానీ, సోమీ అలీ ఉదాహరణలు కళ్ల ముందు కనబడుతుంటే, ఐశ్వర్య అంత సాహసమెలా చేయగలదంటారు? ఆ మాటే ఆమె ఆత్మీయులు కూడా అనుకుంటున్నారు. కాలమే చెప్పాలి ఏ సంగతీని!

ఎస్.



"పెళ్లయిన వెంటనే ఉద్యోగం మానేస్తానంటే, మీరేగా వద్దన్నారు!" అంది.

"అవును, అన్నాను. కొత్తగా ఉద్యోగంలో చేరానండీ .... నాకు ఉద్యోగం చెయ్యటం ఇష్టం అని నువ్వంటే పోనీలే, నీ ఇష్టాన్ని నేనెందుకు కాదనాలి, కొంతకాలం చేశాక అప్పుడు చూడొచ్చులే అనుకున్నా!" .

"ఆ తర్వాత కూడా మరి కొంతకాలం కంటిన్యూ చెయ్ అని మీరేగా అన్నారు!"

"మంచి సలహా ఇచ్చాను. ఎలాగూ ఒక్క దానివీ ఇంట్లో బోర్‌గా ఉంటుంది, పిల్లలు పుట్టిన తర్వాత మానెయ్యొచ్చు. ఇద్దరం సంపాదిస్తే పిల్లల భవిష్యత్తుకి పనికివస్తుందని అనుకుని చెప్పాను."

"అదే ... కాలక్షేపానికని కొన్నాళ్లూ, పిల్లలు పుట్టేదాకా అని కొన్నాళ్లూ ... వాళ్లు పెరిగి పెద్దవాళ్లవుతున్నారు, దాంతోపాటే ఖర్చులు పెరిగిపోయాయని, వాళ్లు జీవితంలో స్థిరపడినాక అప్పుడు మానేయొచ్చులే అన్నారు. చివరికి మనకు మన సంతానం ఏం మిగిల్చారు? రెక్కలు వచ్చాక ఉద్యోగాలు చూసుకుని స్టేట్స్ వెళ్లిపోయారు. ఎవరినో ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. ఇప్పుడు వాళ్లకి మనం శత్రువులైపోయాం!" అంది జీరబోతున్న గొంతుతో.


"అలా బాధపడకు నీరూ! దానికి మనం ఏం చెయ్యగలం? పిల్లల్ని కన్నాం కానీ, వాళ్ల రాతల్ని కనగమా? అది మన దురదృష్టం. అంతే! అందుకే నా ఉద్దేశ్యం ఏమంటే, మన దగ్గరకు ఎలాగూ వాళ్లు రారు. మనం అక్కడికెళ్లి ఉండలేం. చివరికి మిగిలింది నువ్వు, నేను మాత్రమే. ఇలా మనం కూడా ఎక్కడో విసిరేసినట్టుగా ఉండటం ఎందుకు? మనిద్దరం ఒకరికొకరం తోడునీడగా ఉండచ్చుగా? ఆఫీసునుండి అలసిపోయి ఇంటికి వస్తానా? నిర్మానుష్యంగా ఉన్న ఇల్లు ఎంత భయపెడుతుందో తెలుసుగా? హోటల్ భోజనం .... అసలు ఆదివారం వస్తోందంటేనే దిగులు, భయం ... ఇదివరకైతే ఉత్సాహంగా ఉండేవాడిని. ఆఫీసు వదిలి క్లబ్‌కెళ్లి కాలక్షేపం చేసేవాడిని. కానీ ఇప్పుడు ఆ ఓపిక, ఉత్సాహం లేవు. ఇంక స్నేహితులకి ఇళ్లకి ఎలా వెళ్లటం ... వాళ్లకీ ఒక్కరోజేగా సమయం దొరికేది. నేను వెళ్లి వాళ్లని ఇబ్బంది పెట్టినవాడినవటం ఎందుకని అది కూడా మానేశాను. పెళ్లయి కూడా ఒంటరివాడిలా బతకటం ఎంత దుర్భరం? దిక్కూ మొక్కూ లేనివాడిలా ... ఛీఛీ!" అన్నాడు విసురుగా డైనింగ్ టేబుల్ ముందునుండి లేస్తూ.

"నేను మాత్రం సంతోషంగా, సుఖంగా ఉన్నానా? నాదీ ఒంటరి బతుకు కాదా? ఆఫీసునుండి ఇంటికి వచ్చింది మొదలు మళ్లీ ఆఫీసుకెళ్లేదాకా ఎంత నరకం అనుభవిస్తున్నానో మగమహారాజులు ... మీకు తెలియదండీ? మీరైతే ఏం తోచకపోతే పార్కుకో, సినిమాకో వెళ్లి కాలక్షేపం చేస్తారు. కానీ నేను ఈ నాలుగు గోడల మధ్య

## రాకీ పెళ్లిట!

రాకీ అంటే యింకా యెవరో అనుకునేరు! 'మాచిస్' ఫేమ్ చంద్రచూడ్ సింగే! సిం కూడా పెళ్లయి, అతనూ వో యింటివాడవబోతున్నాడు. ఇల్లు చూసుకుంటూ తనను ప్రేమించే అమ్మాయయితే చాలని చాలా కాలం నుంచీ చెబుతూనే వున్నాడు రాకీ. ఈ మార్చి 15న ఇరవై రెండేళ్ల అవంతికతో చంద్రచూడ్ నిశ్చితార్థం జరిగింది. గ్రాడ్యుయేట్ అయిన అవంతిక రాజపుత్రుల యింటి ఆడపడుచు. "పొడుగాటి కేశపాశం, బ్రవున్ రంగు కళ్లు, సుమారైన యెత్తు, చక్కని రంగు ఆవిడ సొమ్ము!" అన్నాడు రాకీ సోదరుడు ఆదిత్యసింగ్ మరదల్ని వర్ణిస్తూ. "చూరాతో యీ అమ్మాయిని చూడమన్నాను, చూశాడు. అంతే, ప్రధానం జరిపించేశాము. అతనెంతో కాలం నుంచి అనుకుంటున్న అమ్మాయి ఆమే!" అంటుంది రాకీ తల్లి. పెళ్లికి తారీఖింకా నిర్ణయించలేదు. అయినా యీ కాలంలో కూడా తల్లిదండ్రులూ, కుటుంబసభ్యులూ చెప్పినట్లు వినే వోపికా, పెళ్లంటే గౌరవమూ కలిగిన నటులున్నారని చంద్రచూడ్ సింగ్‌ను చూస్తే తెలీటం లేదూ? తన సక్సెస్, కీర్తి-వీటికన్నా తన వైవాహికజీవితం చాలా ముఖ్యమని నమ్మినట్టు కనబడుతూందిగా! ఆల్ ది బెస్ట్ చంద్రచూడా!

ఎస్.



నలిగిపోవాల్సిందే? ఈ టీ.వీ.కి అతుక్కుపోవాల్సిందే! మంచీ, చెడూ చెప్పుకోవడానికి ఎవరున్నారు? మీరేమో ఎన్నో మైళ్ల దూరంలో ఉంటారు. నేనేమో చీకట్లో, శూన్యంలోకి చూస్తూ గంటలు గడిపేయాలి? ఏ సమస్య వచ్చినా ఒక్కదాన్నే పరిష్కరించుకోవాలి! ఏ నిర్ణయము అయినా ఒంటరిగానే తీసుకోవాలి!" దుఃఖం ముంచుకొస్తుంటే పమిట చెంగుతో ఆపుకోవడానికి ప్రయత్నం చేస్తూ అంది నీరజ.

ఆమెను అలా చూస్తూంటే బాధ కలిగింది ప్రకాష్‌కి.

"నీ బాధను చూసి బాధపడటం తప్ప నేను ఏం చెయ్యగలిగింది లేదు. అందుకే ఉద్యోగం మానేసి, నాతో వచ్చేయమని చెపుతున్నాను. ఆడవాళ్లు ఉద్యోగం చెయ్యటం అవసరం అయితే తప్పకుండా చెయ్యాల్సిందే! కానీ నీకు ఇప్పుడు అనవసరం. నీకేమో నేను చెప్పున్నది తలకెక్కటం లేదు. ఏం, నాకొచ్చే జీతం చాలదా? మనిద్దరం ప్రశాంతంగా బతకటానికి ... అయినా నీకు నాకంటే ఆ ఉద్యోగం ఎక్కవవలే! దాన్ని ఎందుకు వదులుకుంటావు!"

"కబుర్లు చెప్పడం తేలికండీ! సలహాలివ్వటం మరింత తేలిక! మరి అదే పని మీరు చెయ్యచ్చుగా? మీరు మానెయ్యండి చూద్దాం!" అంది కోపంగా.

భార్య వాదనకు నవ్వాలో, ఏడవాలో అర్థం కాలేదు ప్రకాష్‌కి.

"పిచ్చి నీరూ! నేను ఉద్యోగం మానేసి ఇక్కడకొచ్చి ఏం చెయ్యమంటావు? ఇంటికి కాపలా కాస్తూ కూర్చోమంటావా?"

"మరి నాకు సలహా ఇచ్చినప్పుడు మీరెందుకు చెయ్యకు ఆ పని?"

"నా సంగతి వేరు. నేను మగవాణ్ణి. అయినా నేను ఉద్యోగం మానేసి ఇంట్లో కూర్చుంటే నలుగురూ ఏమనుకుంటారు ... నీకైనా బాగుంటుందా ఆలోచించు!"

"చూడండి, రోజులు మారిపోతున్నాయి. మగాళ్లయినా, ఆడవాళ్లయినా ఒకటే ... మీ ఉద్యోగం మీకెంత ముఖ్యమో, నా ఉద్యోగం నాకూ అంతే ముఖ్యం, మీ అవసరం నాకెంత ఉందో, నా అవసరం మీకూ అంతే ఉండాలి. మీరు ఎన్నయినా చెప్పండి, నేను ఉద్యోగం మానటం జరగని పని!" ఖచ్చితంగా చెప్పింది నీరజ.

దాంతో ప్రకాష్‌కి ఆవేశం వచ్చింది.

"సరే! నీ ఇష్టం ... ఆడదానివి నీకే ఉద్యోగం అంత ముఖ్యం అయితే, నేను మగవాణ్ణి ... నాకెంత ఉండాలి? కానీ, ఒకటి మాత్రం గుర్తుంచుకో, నీవు ఆడదానివి ... ఎంత ఉద్యోగం చేస్తున్నా నీకు కొన్ని బాధ్యతలుంటాయి. అవి నెరవేర్చటం నీ ధర్మం!" అని వుసురుగా వెళ్లి టీ.వీ. ఆన్ చేసి కూర్చున్నాడు ప్రకాష్.

ప్చ్ ... వెళ్లేరోజు అనవసరంగా ఈ ఆర్గ్యుమెంట్ ... ఎంతసేపు వాదించుకున్నా ఎవరి అభిప్రాయం వారిది, ఎవరి ఆలోచన వారిది. ఇద్దరం ఒక నిర్ణయానికి ఎలా రాగలం?

స్తబ్దుగా ఉండిపోయింది నీరజ.

ఎంతసేపూ ఉద్యోగం మానేసి వచ్చేయమంటారు కానీ, ఉద్యోగం మానేసి ఏం చెయ్యాలి? ఒక్కదాన్నీ ఇంట్లో ఎలా ఉండాలి? ఇవన్నీ ఆయన ఆలోచించరు. ఏమిటో అక్కడ ఆయన, ఇక్కడ నేను. ఇంతకాలం ఉద్యోగం చేస్తున్న నేను సడెన్‌గా ఉద్యోగం మానేసి మూటా ముల్లె సర్దుకుని వెళ్లటమంటే మాటలా! అసలు కాలక్షేపం ఎలా అవుతుంది? పోనీ అక్కడే ఏదైనా ఉద్యోగం చేద్దామంటే ఎన్నిసార్లు ప్రయత్నం చెయ్యాలా? నాకు నచ్చిన ఉద్యోగం దొరకలేదు. నా గురించి ఆలోచించరేమిటి? అనుకుంది బాధపడుతూ.

ఇద్దరి మనసుల్లో ఏదో అర్థం కాని దిగులు, కోపం ఉక్కిరిబిక్కిరి చేస్తుంటే మౌనంగా ఉండిపోయారు రాత్రి వరకూ.

భర్తను పంపటానికి స్టేషన్‌కి వెళ్తుంటే ఏడుపొచ్చింది నీరజకి. రైలు వెళ్తుంటే దూరంగా చేయి ఊపుతూ దీనంగా నిల్చున్న భార్యను చూస్తుంటే కళ్లలో నీళ్లు తిరిగాయి ప్రకాష్‌కి. చెయిన్ లాగి రైలు దిగి పరుగున భార్య దగ్గరకు వెళ్లి అక్కున చేర్చుకుందామా అనే కోరిక కలిగింది.

కళ్లవెంబడి నీళ్లు ధారాపాతంగా కారిపోతుంటే నీరజ పరిస్థితి అలాగే ఉంది. తనను వదిలి దూరంగా వెళ్తున్న రైలు తన సర్వస్వాన్నీ దోచుకుని ఏ దూర తీరాలకో వెళ్లిపోతున్నట్లు అనిపించింది.


ఏదో అనూహ్యమైన ఆవేదన ఉక్కిరిబిక్కిరి చేస్తుంటే అన్యమనస్కంగా ఇంటికి చేరింది.

బోసిపోతున్న ఇల్లు వెక్కిరిస్తున్నట్లు అనిపిస్తుంటే చాలాసేపు మౌనంగా కూర్చుంది. భర్తముందు వితండవాదన చేసినా తన వాదన సహేతుకంగా లేదని మధ్యాహ్నం వాదించినప్పుడే అనిపించింది. పైగా నిష్పక్షపాతంగా ఆలోచిస్తే భర్త వాదన సబబుగా ఉన్నట్లు అనిపించింది. వాదిస్తున్నప్పుడు కోపంలో, ఆవేశంలో భర్త మాటలు అయిష్టంగా అనిపించినా నిదానంగా ఆలోచిస్తే అందులో ఎంత నిజం ఉందని అనిపిస్తుంది. మొదటిసారి మనసులోని ఆరాటం, చుట్టూ ఆవరించిన ఒంటరితనం తికమక పెడుతుంటే ఊపిరి ఆగిపోయినట్లు అనిపించి ఆరు బయట కుర్చీ వేసుకుని కూర్చుంది. నల్లని ఆకాశంపై జలతారు దారంతో ఎంతో నేర్పుగా పూలు కుట్టినట్లు మెరుస్తున్న నక్షత్రాలు కనిపిస్తున్నాయి. జాజి పూలు విరగబూశాయి. తెరలు తెరలుగా వస్తున్న చల్లటి గాలి వాటి సువాసనల్ని వ్యాపింపచేస్తున్నాయి. అలా చీకట్లోకి చూస్తుంటే చెపలేనంత ఒంటరితనం ఆవహించి ఒక్కసారిగా దిగులు ముంచుకొచ్చింది నీరజ. వారం రోజుల్లో ఆయన నతవెంట నీడలా ఉంటే ఎంత ధైర్యంగా ఉంది తనకి! ఎంత నిండుగా కనిపించింది జీవితం!

ప్రకృతి ఎంత అందంగా కనిపించింది! ఇప్పుడు మాటలు కాని మూగదానిలా కూర్చోవడం ఆయన అన్నట్లు అక్కడ ఆయన, ఇక్కడ నతు! నదికి అవతల ఒడ్డున ఆయన ... ఇవతల ఒడ్డున నేను ... ఒకరికోసం ఒకరు నిరీక్షిస్తూ నిరీక్షించిన సమయం చేరువ అయినట్లే అయి ఎండమావిలా ఎడారిలా కరిగిపోతూ ... ఒకవేళ నిరీక్షణ ఫలించి ఒయాసిస్సులా దగ్గరకొచ్చినా, ఇట్టే క్షణాలు కరిగిపోయే గంటలు, కలలా మిగిలే జ్ఞాపకాలూ, ముసుకొచ్చే వెచ్చటి కన్నీళ్లు .... ఆ కన్నీళ్లు దాచుకోవడానికి ఎరువు తెచ్చుకున్న చిరునవ్వులు ... అలా అలా పాతిక సంవత్సరాలు గడిచిపోయాయి అనుకుంది నీరజ నిట్టూరుస్తూ. తేనెటీగల్లా ఆలోచనలు ముసురుతుంటే ఆకాశంలో కమ్ముకొచ్చిన మబ్బులు ఒకచోట గుమిగూడి జడివాన కురుస్తున్నట్లుగా మనసంతా అల్లకల్లోలమయింది. ప్రకాష్అల అన్నట్లు జీవితం నిజంగానే నిస్సారంగా ఉన్నట్లు అనిపించింది. కానీ సలక్షణమైన ఉద్యోగం వదిలి తానేం చేయాలి అక్కడ? ఇంతకాలం తర్వాత ఇప్పుడు నాలుగు గోడల మధ్య ఎడ్జస్ట్ అవగలదా తను? అలాగని ఈ ఒంటరితనం నతకి దుర్భరంగానే ఉంది. అన్ని సమస్యలూ తనే ఎదుర్కోవడం, ప్రతి సమస్యకీ తనే పరిష్కారం వెతుక్కోవడం .... రానురానూ విసుగనిపిస్తోంది. పైగా ప్రకాష్ పరిస్థితి ఆలోచించినా పొగమంచులా దుఃఖం దట్టంగా ఆవరిస్తోంది. అలా ఆలోచిస్తూ ఎంతసేపు గడిపిందో గానీ, ఫోన్ శబ్దానికి ఈ లోకంలోకి వచ్చింది. గబగబా ఇంట్లోకి వెళ్లింది.

ఒంగోలు నుండి ఆమె తమ్ముడు ఫోన్. కూతురికి పెళ్లి సంబంధం కుదిరిందనీ, లక్ష రూపాయలు కట్నం అడిగారనీ, ఓ యాభై వేలు సర్దితే నెమ్మదిమీద తీరుస్తాననీ ... అదీ సారాంశం. కిందటి నెలలో అమ్మాయి లెటర్ రాస్తే పాతికవేలు పంపానని చెప్పబోయి, మళ్లీ సర్దుకుని, "అలాగేలే!" అంటూ ఫోన్ పెట్టేసి నిట్టూరుస్తూ బెడ్‌రూమ్‌లోకి వెళ్లి నీరసంగా బెడ్‌పై వాలింది.

మళ్లీ ఆలోచనలు తరుముకొచ్చాయి. పెళ్లి చూపులకి ప్రకాష్ రావడం, కళ్లతో తనని పలకరించడం ... 'అమ్మాయి నచ్చిందా?' అంటే చిరునవ్వుతోనే సమాధానమిచ్చారు. అమ్మాయితో ఏమన్నా మాట్లాడతారా అని నాన్న అడిగితే పెళ్లయ్యాక ఎలాగో తప్పదు గదండీ!" అని అన్నప్పుడు అందరూ నవ్వుకున్నారు. మంచి రోజు చూసి తాంబులాలు పుచ్చుకోవడం, ఆపైన పెళ్లి వెంటవెంటనే జరిగిపోయాయి. పెళ్లయ్యాక హనీమూన్‌కి వెళ్లి 15 రోజులు 15 క్షణాలుగా గడిపేయటం, ఆ సమయంలోనే వివేక్ కడుపున పడటం ... అవన్నీ గుర్తొచ్చి కళ్లల్లో నీళ్లు తిరిగాయి. అప్పట్లో చారడేసిన కళ్లు, పిరుదులదాకా వేలాడే జడ, కళ ఉట్టిపడే మొహంతో ఏంత అందంగా ఉండేదో తను! ఆయనమాత్రం ... ఎంత అందంగా, దర్జాగా, ఠీవిగా ఉండేవారో! మా ఇద్దరి జంయనీ చూసి కొంతమంది అసూయపడేవారు కూడా. ఇప్పుడు ప్చ్ ... ఏమిటో ... అక్కడక్కడా సిమెంట్ ఊడిపోయి వెలసిపోయిన గోడలతో నిర్జీవంగా నిలిచిపోయిన పాత ఇంటిలా మిగిలిపోయారిద్దరూ. నిజంగానే తమ జీవితం అర్థవిహీనంగా, నిస్తేజంగా ... నిస్సారంగా ... ఏమిటో ఈ బతుకులు ... ఆయన ఈసారి ఇంకా చిక్కినట్లు కనిపించారు. హోటల్ తిండి ... పెళ్లయినా బ్రహ్మచారిగా బతకాల్సిరావడం ... ! నుమాత్రం ఏం సుఖపడుతోంది కనుక? చేస్తున్న ఉద్యోగం ప్రతి నెలా జీతం అయితే ఇస్తుంది కానీ, ప్రతి క్షణం ... సుఖశాంతుల్ని మాత్రం దూరం చేస్తోంది. ఫ్రీగా ఆర్థిక స్వాతంత్ర్యం లభిస్తుంది కానీ, గృహిణిగా పరిపూర్ణమైన తృప్తి లభించటంలేదు. ఇద్దరూ ఒకేచోట ఉంటే ఒకరికొకరికి ఎంత ధైర్యంగా ఉంటుంది ... ఏదో ఆవేశంలో ప్రసారీ భర్తతో వాదిస్తుందే కానీ, నిజానికి ఆయన ఉద్యోగం మానేసి ఇక్కడకి వచ్చి ఇంట్లో కూర్చుంటే ఏం బాగుంటుంది? 'ఏమిటి నీరజగారూ? మీ ఆయన ఉద్యోగం మానేసి వచ్చారుట! ఇప్పుడు మీరే ఆయన్ని పోషిస్తున్నారట!'



అని నలుగురూ అడిగితే తను ఏ ం సమాధానం చెప్పగలదు? అయినా రిటైరయ్యాక ఎలాగూ తప్పదు, ఆయన చేసే ఉద్యోగంలో మంచి ఫీచర్ ఉంది. ఇంకా ఎంత సర్వీసు ఉంది? పోనీ, తనే ఉద్యోగం మానేసి భర్త దగ్గరికి వెళ్లిపోతేనో! అది ఎంత తృప్తిగా ఉంటుంది! మర్యాదగా కూడా ఉంటుంది. సడెన్‌గా ఆమెకో ఆలోచన వచ్చింది. అది ఆమెకు ఎంతో ధైర్యాన్ని, తృప్తినీ ఇచ్చింది. ఆ తర్వాత రెండు మూడు రోజులు నిదానంగా ఆలోచించిన మీదట వాలంటరీ రిటైర్‌మెంట్ తతీసుకోవాలని నిర్ణయించుకుంది. మనసులో దిగులంతా ఒక్కసారి తీసేసినట్లుగా మాయమై జీవితం ఎంతో అందంగా, ఆనందమయంగా రూపుదిద్దుకుంటున్నట్లు అనిపించి, మరుసటిరోజు ఉదయం లేవటమే త్వరగా రెడీ అయి ఆఫీసుకి బయలుదేరింది. రెండు నెలల నోటీసు ఇస్తూ వాలం టరీ రిటైర్మెంట్‌కి అప్లయ్ చేసి తృప్తిగా ఊపిరి పీల్చుకుంది. రెండు నెలలు ఎంతలో గడిచిపోతాయి!

ఆ తరువాత తను హైదరాబాద్ వెళ్తుంది గోదావరిలో. ఇంటికి వెళ్లి కాలింగ్ బెల్ నొక్కుతుంది. ఇంత ఉదయం ఎవరొచ్చారో అనుకుంటూ ఆయన తలుపు తీస్తారు. అప్పుడు చూడాలి ఆయన ముఖంలో సంతోషం .... ఆశ్చర్యం ... ఆ తర్వాత కాఫీ తాగుతూ అప్పుడు చెపుతుంది అసలు విషయం .... అప్పుడు ఆయన రియాక్షన్ చూడాలి ... ఊహించని ఆ సంఘటన ఊపిరి ఆడనివ్వకుండా చేస్తుంది. ఇంక మిగిలిన జీవితాన్ని హాయిగా, నిండుగా గడిపేస్తుంది. .... అలా అనుకుంటే ఎంతో ఉత్తేజాన్ని, ఉత్సాహాన్ని కలిగిస్తోంది.

రెండు నెలలు తేలికగా గడిచిపోయాయి. ప్రకాష్ లెటర్స్ కాసినా, సడెన్‌గా వెళ్లి ఆశ్చర్యపరచాలని లెటర్‌లో ఆ ప్రస్తావన రాయలేదు. అనుకున్న రోజు రానే వచ్చింది. ఆఫీసునుండి రిలీవ్ అవడం, సామానుంతా సర్ది లారీ ట్రాన్స్‌పోర్ట్‌లో బుక్‌చేసి రావటం, తీసుకెళ్లాల్సినవి సర్దుకోవటం

## దీని భావమేమి?

ఈ మధ్య బాలీవుడ్‌లో తారలంతా యిళ్లు మారటం జరుగుతూందేమిటి చెప్మా? కొన్నేళ్లుగా తానుంటున్న యింటి నుంచి బాంద్రాలోని పాలీ హిల్స్ ప్రాంతానికి మారింది 'ఛైయా ఛైయా' గర్ల్ ప్రీతీజింతా. కొత్త యింట్లోకి చేరి తెగ సరదా పడిపోతూంది కూడానట! మరేం ప్రత్యేకతలున్నాయక్కడ? అంటే మొదటిది మార్క్ రాబిన్సన్ కూడా ప్రీతి యింటికి దగ్గర్లోనే వుండటం. మరా రెండోదేమిటండీ? చెప్పమంటారా? ప్రీతి యింటికి పక్కనే వున్న యిల్లు సంజయ్ దత్‌దిట. కానీ ఇదంతా పట్టని మార్క్ మాత్రం ప్రీతి కొత్త యింటికి కావలసిన సరంజామా అంతా కొనటం, అమర్చటంలో నిమగ్నమై వున్నాట్ట! మరీ ప్రేమ యింత గుడ్డిదా? అని చూస్తున్న జనం భలేగా విస్మితులవుతున్నార్ట. మరి గోవింద గారేమో ప్రీతి మీద కవిత్రలాయాలనుంది అంటున్నారు. మేలుకొండి రాబిన్సన్ గారూ! ప్రీతి చెయ్యి జారిపోతుందేమో చూసుకుంటుండండి! మరీ అంత గుడ్డి ప్రేమ యెవ్వరికీ పనికి రాదు స్మండీ!

ఎస్.

అయిపోయింది. రాత్రికి డిన్నర్ ఇంటివాళ్లు ఎరేంజ్ చేయడంతో చత్రికలు తిరగేస్తూ కూర్చుంది. కాలింగ్ బెల్ మోగటంతో ఈ సమయంలో ఎవరూ అనుకుంటూ వచ్చి తలుపు తీసి ఆశ్చర్యంలో నోట మాట రాక అలాగే నిల్చుండిపోయింది. ... సూట్‌కేస్ పట్టుకుని నవ్వుతూ నిలబడ్డ ప్రకాష్!

"ఏమిటోయ్, ఇల్లంతా ఖాళీగా ఉంది. సామాను ఏదీ? సడెన్‌గా ఇల్లు ఖాళీ చేస్తున్నావా?" అన్నాడు.

"ఇల్లు కాదండీ, ఊరే మారిపోతున్నాను!" ముసిముసిగా నవ్వుతూ అంది నీరజ.

"అంటే...?" అన్నాడు అనుమానంగా ప్రకాష్.

"వాలంటరీ రిటైర్మెంట్ తీసుకున్నానండీ! అదిగో, ఆ కుర్చీలో కూర్చోండి! ఇంటివాళ్లు ఇచ్చారు ఈ



రెండు కుర్చీలూ, ఊరెళ్లేదాకా ఉపయోగించుకోమని!" అంది నీరజ ఉత్సాహంగా.

అదిరిపడ్డాడు ప్రకాష్.

"ఏంటీ, జోక్ చేస్తున్నావా?" అన్నాడు కుర్చీలో కూలబడి తల పట్టుకుంటూ.

"జోక్ కాదు, మహాశయా? నిజంగా నిజ్జం! రెండు నెలల కిందట తీసుకున్న నిర్ణయం. గోదావరిలో హైదరాబాద్‌కి బయలుదేరబోతున్నా. ఇంతకీ మీరేమిటి ఇలా చెప్పా పెట్టకుండా వచ్చేశారు?" అంది నీరజ. ఇన్ని సంవత్సరాలకి తనో మంచి నిర్ణయం తీసుకున్నానన్న సంతోషం, తృప్తీ స్పష్టంగా కనిపిస్తున్నాయి ఆమె ముఖంలో.

షాక్ తిన్నట్లు అయోమయంలా నీరజనే చూస్తూ

## తమిళచిత్రం మీద ఆశలు!

ఎవరికైనా తాము నటించే చిత్రం యే భాషదైనా సరే, అది బాగా నడవాలనే ఆశ వుంటుంది కదా! అలాగే మాధురీదీక్షిత్‌కు కూడా. ప్రస్తుతం 'గజ్‌గామిని' తప్ప వేరే చిత్రాల్లేని మాధురికి వో తమిళచిత్రం వుందిట. సూరజ్ బర్జాత్యా చిత్రంలో చాలా పాత్రలున్నాయని చెయ్యటానికి వొప్పుకోలేదుట. ఆ తమిళచిత్రం పేరు 'ఇంజనీర్.' హీరో అరవింద్ స్వామి. అది కూడా యిప్పుడు నిర్మాతలకేవో గొడవలొచ్చి వాయిదా పడిందిట! త్వరలో అవన్నీ సర్దుబాటైపోయి, చిత్రం మళ్లీ మొదలవుతుందని అంటూంది మాధురి. ఈ చిత్రం యిలా వాయిదా పడటానికి మరో కారణం కూడా వుందిట. అదేమిటంటే, హీరో అరవింద్‌స్వామికి మార్కెట్ లేకపోవటం. "ఇవన్నీ వదంతులే! చిత్రం పూర్తి కానివ్వండి చెబుతా! ఎంత చక్కని చిత్రమో మీకే తెలుస్తుంది" అంటూంది మాధురి. ఆమె మాటను కాదనటమెందుకు?

ఎస్.

ఉండిపోయిన ప్రకాష్ కాసేపటికి తేరుకుని, పెద్దగా నవ్వాడు.

"చూశావా నీరూ! నీవు చేసిన పనే నేనూ చేశాను. నువ్వు ఈరోజు రిలీవ్అయితే, నేను మొన్న రిలీవ్ అయ్యాను!" అన్నాడు తెరలు తెరలుగా నవ్వుతూ.

ప్రకాష్ చెప్పింది అర్థం అవడానికి కొంత సమయం పట్టింది నీరజకి. అర్థం అయ్యాక ఆమెకు మతిపోయినట్లు అయింది! భర్త ముఖంలోకి అయోమయంగా చూస్తూ ఉండిపోయింది.

"ఆ రోజు రైలు నీ నుండి దూరంగా నన్ను తీసుకు వెళ్లిపోతుంటే గుండెల్ని పిండేసినంత బాధ కలిగింది. ఎంత ఇష్టపడి పెళ్లి చేసుకున్నాం ... ఒకరంటే ఒకరికి ప్రాణం ... కాకపోతే ఇద్దరిలో నువ్వా, నేనా అనుకుంటూ ఇద్దరం ఉద్యోగాల్ని వదలకుండా వేళ్లాడాం. ఎన్నో సంవత్సరాలు కాలగర్భంలో కలిసిపోయాయి. యవ్వనం ఎక్కువభాగం నిరీక్షణలోనే గడిచిపోయింది. ఎన్నెన్నో రాత్రులు కన్నీళ్లలో కరిగిపోయాయి. ఎన్నో వసంతాలు ఎదురు తెన్నుల్లో ఒంటరితనాన్ని పరిచి వెళ్లాయి. ఎన్నో మధుర క్షణాలు వాస్తవంలోకి మారకుండానే ఊహల్లోనే ఊపిరిపోసుకున్నాయి. వేళ్ల మధ్యగుండా నీరు జలజల జారిపోయినట్లుగా కాలం ఇట్టే కరిగిపోయింది. పుత్తడి బొమ్మలాంటి నువ్వు, ఇదిగో, ఇలా మారిపోయావు!

"నన్ను చూస్తూనే ఉన్నావుగా, ఎలా ఉన్నానో! ఇంక ఆర్థిక లాభాలంటావా? నీ వాళ్ల కోరికలు, నా వాళ్ల కోరికలు, మన పిల్లల కోరికలు తీర్చటానికే టరిపోతున్నాయి. ఎవరినీ కాదనలేం. మన పిల్లలకి మనం అవసరంలేదు. మన సంపాదన కావాలి. ఇంక మనిద్దరం హాయిగా బతకటానికి ఎంత కావాలి చెప్పు! మనిద్దరిలో ఎవరో ఒకరి జీతం చాలు! లేదా, ఇద్దరికీ వచ్చె పెన్షన్ చాలు! సరే, నీతో ఎన్నిసార్లు చెప్పినా నువ్వు ఉద్యోగం మాననని చెప్పావు. నేను నీకన్నా మూడు సంవత్సరాల ముందు రిటైరవుతాను. అయినా రిటైర్ అయ్యేదాకా ఎందుకు ... ఇలా ఒకరికొకరు దూరంగా బతకటం ... ఈ వయసులో ....! అందుకే నేనే సర్దుకుపోతేనో! అనిపించింది. అందుకే అక్కడి వెళ్లిన రోజే వాలంటరీ రిటైర్మెంట్‌కి అప్లయ్ చేశాను. కానీ, నిన్ను సడెన్ సర్‌ప్రైజ్ చేయాలని ... ఇదిగో, ఇలా చేశా! అక్కడున్న సామానంతా ట్రాన్స్‌పోర్ట్‌లో పడేసి ఇలా రైలెక్కి వచ్చేశా!" అన్నాడు ఎంతో ఆప్యాయంగా భార్యని చూస్తూ.

భర్త మాటలు విని ఏం చెయ్యాలో అర్థంకాక, దుఃఖం తన్నుకొస్తుంటే ప్రకాష్ గుండెలమీద వాలిపోయింది వెక్కి వెక్కి ఏడుస్తూ.

"అరె ....! ఏమిటిలా చిన్నపిల్లలా! నేను రావడం నీకి ఇష్టం లేదా! వెంటనే వెళ్లిపోతాను, చెప్పు!" అన్నాడు భార్య తల నిమురుతూ.

"అది కాదండీ ... నా కోసం మీరింత త్యాగం ....!" బేలగా చూస్తూ అంది నీరజ.

"ఏం .... నువ్వు మాత్రం బంగారంలాంటి ఉద్యోగం వదిలెయ్యలా? అది త్యాగం కాదా? చూడు, నీరూ? ఇంతకాలం చెరో చోటా బతికాం. పోనీలే, ఒకవిధంగా ఒకరికి తెలియకుండా ఒకరం మంచి పనే చేశాం. ఇదే భగవత్‌నిర్ణయం అంటే! ఇప్పుడైనా హాయిగా, ప్రశాంతంగా గడుపుదాం. ఇద్దరం ఇంట్లోనేఉంటాం కాబట్టి, పొద్దుపోదూ, బోర్ కొడుతోంది అన్న ప్రసక్తే లేదు. అంతగా తోచకపోతే అప్పుడప్పుడూ పోట్లాడుకుందాం. ముందు ఇంటి ఓనర్‌గారికి చెప్పిరా, ఇల్లు ఖాళీ చెయ్యం అని! నువ్వు హైదరాబాద్‌కి బుక్ చేసిన సామాను క్షేమంగా మళ్లీ ఇక్కడకి చేరే ఏర్పాటు నేను చేస్తాలే! ఆ, మరో సంగతి నీరూ! ఎప్పటినుంచో అంటున్నావుగా ... స్విట్జర్లాండ్, మలేషియా .. అని! చెప్పు, టికెట్స్ ఎప్పుడు బుక్ చేయమంటావు?" అంటూ గలగలా మాట్లాడుతున్న ప్రకాష్ ముఖంలోకి కన్నార్పకుండా చూస్తూ ...

'ఈయన మనిషా, దేవుడా?ల కాదు, దేవుడులాంటి మనిషి ... ఇన్ని సంవత్సరాలు ఈ మనిషినా దూరంగా ఉంచింది!' అనుకుంది కన్నీళ్లగుండా ప్రకాష్ ముఖంలోకి తదేకంగా చూస్తూ.

■